మానసిక వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : శ్రీ కొప్పరపు వెంకటకృష్ణ నిలయం రీడింగ్ రూమ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ మానసిక వికలాంగుల విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎస్వీకే నిలయం అధ్యక్షులు డాక్టర్ ఐ.బాల సుబ్బారావు, సెక్రెటరీ గుంటక సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, సహాయకార్యదర్శి యం.మోహన్‌రెడ్డి, కోశాధికారి మల్లికార్జున రావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మూర్తి రమేష్, పఠాన్ హుస్సేన్ ఖాన్, ఎస్ .వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు డి.ఆర్.ఓ ఆర్ శ్రీలత చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో "ఎంప్లాయీస్ గ్రీవెన్స్" కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా ఎంప్లాయీస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సర్వీసు అంశాలలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తామని, పనిచేస్తున్న ప్రదేశంలో వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. ఉద్యోగులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించేలా నిబంధనల మేరకు వారికి కావాల్సిన ప్రతి అవసరాన్ని తీరుస్తామని డి.ఆర్.ఓ. స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. హెచ్.ఓ. శ్రీమతి రాజ్యలక్ష్మి, మైనార్టీ కార్పొరేషన్ ఈ.డి. ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయంలోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రతో క్రీడాకారులలో ఉత్తేజం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆడుదాం ఆంధ్రతో క్రీడా కారుల్లో ఉత్తేజం నింపేందుకు గ్రామస్థాయిలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడుతుందని సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మొదలుపెట్టారని గ్రామస్థాయిలో ఉండే క్రీడాకారులకు ఇది మంచి ఉపయోగ కరమని వారిలోని నైపుణ్యాన్ని వెలిగి తీసేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు గ్రామా మండల నియోజకవర్గ రాష్ట్ర స్థాయిలకు ఎదుగుతారని వీటి ద్వారా ఉత్తమ పురస్కారాలు లభిస్తాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలో రాగానే అంగన్వాడీ సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే అంగన్వాడి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 18వ రోజుకు చేరిన నేపథ్యంలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దీక్ష శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. తెదేపా అధికారంలో రాగానే అంగన్వాడీలకు ఇంటి స్థలాల పంపిణీ ఏర్పాటు పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ పార్టీ నాయకులు టీడీపీ పార్టీ మండల కన్వీనర్ కిచ్చాల శ్రీనివాస్ రెడ్డి, తమ్మినేని సురేంద్రరెడ్డి, అచ్చాలరవి, మనోజ్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, బుల్లబాల బాబు, జకరయ్య, పాల్గొన్నారు.

జీతం రాక.. పూట గడవక

18 నెలలుగా వేతనాలు రాక పారిశుధ్య కార్మికుల అవస్థలు -పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సంవత్సరానికి పైగా జీతాలు రాక పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీలో 18 నెలలుగా పారిశుద్ధ కార్మికులకు వేతనాలు రాకపోయినా విధులు నిర్వహిస్తున్నారు. కార్మి కులు ఎండ, వాన, చలిని లెక్క చేయకుండా నిత్యం పనిచేస్తూనే ఉన్నారు. ఇటీవల అధికార పార్టీ నాయకులు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. మొదట్లో బ్యాంకు అకౌంట్లు వేసేవారని, తర్వాత అదీ లేదని కార్మికులు వాపోతున్నారు. పూటగడవని స్థితిలో ఉన్న కార్మికుల పరిస్థితి చూసి కొందరు వ్యక్తులు జాలి పడి.. కొన్ని నిత్యావసరాలను అందజేశారు. వీరికి నెలకి ఇచ్చే వేతనం రూ.ఆరువేలు మాత్రమే. అది కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, స్థానిక మండల అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలు మొత్తం ఇప్పించాలని సీపీఐ నాయకులు గురునాథం డిమాండ్ చేశారు.

ఎసైగా ఎంపికైన వాసవి డిగ్రీ కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర-కంభం : గన్నెపల్లి గ్రామానికి చెందిన షేక్. మౌలాబి, ఇమామ్ సాహెబ్ కుమా రుడు షేక్. ఖాసింవలి కంభం వాసవి డిగ్రీ కళాశాల యందు2013-2016 నందు డిగ్రీ చదివి, ఆర్మీ, కోచింగ్ తీసుకుంటూ, ఎసై పోటీ పరీక్షలలో పాల్గొని ఈ నెల 22 తేదీన విడుదలైన ఎస్సై పరీక్షా ఫలితాలలో 243 మార్కులు సాధించి, ఎసైగా ఎంపికయ్యాడు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థికి కళాశాల అధినేత గోళ్ల. సుబ్బరత్నం (బాబు) ఘనంగా శాలువతో సత్కరించారు. ఇంకా ఉన్నత మైన శిఖరాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సి పాల్ కూనా. రాము, అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

టీడీపీ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వేమూరి రామయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 2024 క్యాలెండర్‌ను మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ంలో టీడీపీ మండల అధ్యక్షులు వేమూరి రామయ్య ఆవిష్కరించారు. 2023 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్లు తెలియజేశారు. వేమూరి రామయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.మండల ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నాయకులు మూలె సత్తిరెడ్డి కోమటిగుంట్ల వీరయ్య ఏను గంటి నాగేంద్రబాబు వీరపనేని పెద్దన్న ముప్పవరపు మాచర్ల గుంటగాని జోసెఫ్, బద్దిపూడి ఎబినేజర్ కొనేజన బ్రహ్మయ్య చొప్పవరపు మల్యాద్రి వీరపనేని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై చిన్న చూపు తగదు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు 13వ ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం ప్రకాశం జిల్లా మహా సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అధ్యక్ష వర్గసభ్యులుగా డి శ్రీనివాస్, కే వీరారెడ్డి, గాలి లక్ష్మి రాజ్యం వ్యవహరించారు. ఈ మహాసభలలో రైతాంగ పరిరక్షణ కొరకు భవిషత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది. భూయాజమాన్య హక్కు చట్టం 27/2023ను రద్దు చేయాలని, పుల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలి. గుడ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు మరమ్మత్తులు చేయించాలనే డిమాండ్లతో కూడిన ప్రణాళికను డి. శ్రీనివాస్ ప్రవేశపెట్టారు. ఈ మహాసభలను ఉద్దేశించి సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ 1997 నుండి 2008 వరకు దేశవ్యాప్తంగా రైతు ఆత్మహత్యల పరంపర కొనసాగిందన్నారు. డాక్టర్ స్వామినాదన్ సిఫారసులు నేటికీ అమలు చేయలేదన్నారు. స్వామి నాథన్ కమిషన్ దేశం అంతటా పర్యటించి వివిధ రాష్ట్రాల పరిస్థితులు అధ్యయనం చేసి రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం గిట్టుబాటు ధర లేకపోవటమే అని నివేదిక సమర్పించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించే పంటలకు పంట బీమాలు అందటం లేదన్నారు. మోడీ ప్రవేశ పెట్టే బీమా పథకాలు కార్పొరేట్ సంస్థలకు ఉపయోగకరంగా వుంటున్నాయన్నారు. ప్రాజెక్టులో వున్న నీరు సాగు చేస్తున్న భూములకు అందకపోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడంతో రైతులకు చేసే మెలుకన్న కీడు ఎక్కువ అన్నారు. ఆచార్యరంగా కిసాన్ సంస్థ కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పూర్తిగా వ్యవసాయ రంగంపై అదారపడ్డ జిల్లా అన్నారు. ప్రకాశం జిల్లాలో నీటిపారుదల రంగం పూర్తిగా విఫలమైందన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నత్త నడకన సాగుతుందన్నారు.1996లో శంకుస్థాపన చేసి ఇప్పటికీ 5600 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఇప్పటి వరకు ఒక్క సొరంగం పూరైందని సరైన బడ్జెట్ కేటాయిస్తే పూర్తి అవుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూరైతే రైతులకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి బాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు మరమత్తులు చేయక పోవడంతో ఈ మధ్య కాలంలో సంభవించిన వరదలకు గేటుకొట్టుకుపోయిందన్నారు. ప్రాజెక్టులో వుండవలసిన నీరు సముద్రం పాలైందన్నారు. నీటి ప్రాజెక్టులపై శ్రద్ద లేకపోతే అభివృద్ధి జరగదన్నారు. కేరళ తరహాలో రైతులకు బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. పంట బీమా పథకం ప్రైవేటు సంస్థలకు అప్పజెప్తే నష్టం జరుగుతుందన్నారు. రబీ నష్ట పరిహారం ఇంతవరకు ఇవ్వలేదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. విభజనలో పశ్చిమ ప్రకాశం అయిన మార్కాపురంను జిల్లాగా ప్రకటించి వుంటే అభివృద్ధి జరిగేదన్నరు. జిల్లాలో వున్న కొన్ని నియోజకవర్గాలు పక్క జిల్లాలో కలవడం వలన ఆర్థికంగా అభివృద్ధి నిలిచిపోయిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులపై చిన్నచూపు వీడి రైతు సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జములయ్య, యాసిన్, బాణాల రామయ్య, కొండయ్య, లక్ష్మి, రవనమ్మ, గురునాధం, తిరుమలయ్య, మాచర్ల, మరికొం దరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకీ ఓటమి భయం పట్టుకుంది

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : 2024లో జరుగు సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకున్నదని కనిగిరి మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండల టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తన సిట్టింగ్ చేయాల్సిన సభ్యుల మీద నమ్మకం లేక ఇతర నియోజకవర్గాలకు వలస పంపుతున్నారని, వలస వెళ్లిన నాయకులకు నియోజకవర్గాల్లో వ్యతిరేకత వస్తుండడంతో దిక్కుతోసిన పరిస్థితులు ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి అరాచక పాలనతో విసిగి చెందిన రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం జనసేన కూటమిని గెలిపించి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేయుటకు సిద్ధమయ్యారన్నారు. జనవరి 5వ తేదీన ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ కేంద్రమైన కనిగిరిలో లక్ష మందితో చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పలువురు టీడీపీలో చేరిక :-

నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డి సమక్షంలో స్థానిక విరువూరు రోడ్, పేట ప్రాంతంలోని. టిడిపి నాయకులు కాంద్ర మల్లికార్జునరావు, సయ్యద్ రజియా బేగం నాయకత్వంలో పలు కుటుంబాల మహిళలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని ఉగ్రన్న గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యమ్.పి.టి.సి బొల్లా నరసింహారావు చౌదరి, పువ్వాడి రామారావు, పట్టణ టిడిపి ఫోర్మెన్ కమిటీ సభ్యులు ఇర్రి కోటిరెడ్డి, యస్.కె గౌస్ బాష, ఉప్పలపాటి హరిబాబు, యస్.కె చిన్న హాజరత్, యస్.కె మస్తాన్,శేషం మోషే తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్త మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమ పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-మార్కాపురం : ఐడియల్ యూత్ మూమెంట్ (ఐవైయమ్) ఆధ్వర్యంలో మరలి రాదు జీవితం అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్త మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమాన్ని ఈ నెల డిసెంబర్ 29 నుండి జనవరి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఐవైయం రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. యువతలో నైతికత జాగరణ, అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఐవైయమ్ సంస్థ సభ్యులను కొనియాడారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ దేశానికీ వెన్నెముక అయిన యువత డ్రగ్స్,మద్యానికి బానిసలుగా మారి అమూల్యమైన జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారు. జాతీయ నేర గణాంకల నివేదిక (ఎన్.సి.ఆర్.బి) రిపోర్ట్ ప్రకారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మద్యపాన వ్యసనం వల్ల 2021 లో రాష్ట్రంలో 8067 ఆత్మహత్యలు నమోదు అయ్యాయని, ఈ జాబితాలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానం లో వుంది.దేశం లో 70-85% మహిళలపై నేరాలు మద్యపానం కారణంగా సంభవిస్తున్నాయి.3 కోట్ల 56 లక్షల మంది భారతీయ యువకులు మాదక ద్రవ్యాల వాడకంతో నేరాల పెరుగుదలకు కారకులవుతున్నారు. ఇలాంటి తరుణం లో యువత కు మత్తు పదార్థాల నుండి దూరం చేసి వారికి బాధ్యత యూత పౌరులు గా తీర్చిదిద్దడమే ఐవైయమ్ భావిస్తుంది.యువత 31 డిసెంబర్ రాత్రి మద్యం సేవించి బైక్ రైడింగ్ చేస్తూ ఆక్సిడెంట్ల బారిన

పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా ప్రభుత్వం మద్యాన్ని వెంటనే నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు సికిందర్, ఐవైయమ్ మాజీ రాష్ట్ర నాయకులు అయూబ్ ఖాన్, ఐవైయమ్ పట్టణ కార్యదర్శి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని రాజానగర్‌లో రిటైర్డ్ టీచర్ పాలుగుళ్ళ రామచంద్రారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదులో ఉన్న పేర్లు మాత్రమే కందులు కొనుగోలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం క్వింటా కందుల మద్దతు ధర 7000 రూపాయలు ప్రకటించిందని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో శుక్రవారం కంది పంట సాగుచేసిన రైతులతో మద్దతు ధరపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అధ్యక్షతన జరిగినది. బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటా కందులకు 7000 రూపాయల మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. కందులు ఎండబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలన్నారు. కందుల తేమ శాతాన్ని గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ క్రాఫ్ట్ లో పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే కందులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా దర్శి కెవికే శాస్త్రవేత్త తూము వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కంది ఇతర పంటలు సాగు చేసిన రైతులకు సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, ఎంపీఈఓ నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధులు గుర్తించే కార్యక్రమంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కుష్టు నిర్మూలన అధికారి ఏర్పాటు చేసిన కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈనెల డిసెంబర్ 27 నుండి జనవరి 12వ తారీకు వరకు జరుగుతుంది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంపై గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ పట్టణంలోని కోట గడ్డ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో ఆశాలకు ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్క ఆశలు వాలంటీర్ల సహకారంతో ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఇంట్లోనీ ప్రజల ఆరోగ్య పరిస్థతిని తెలుసుకొని కుష్టు వ్యాధి సంబంధించిన అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వాటి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కుష్టు గుర్తించడం ద్వారా కుష్టు వ్యాధిని నయం చేసి అంగలావైకల్యం రాకుండా చేయవచ్చని తెలిపారు. డీపీఎంఓ శ్రీనివాసరెడ్డి, కోట గడ్డ అర్బన్ క్లినిక్ డాక్టర్ మహబూబ్ షరీఫ్, సూపర్వైజర్లు మల్లికార్జున్‌రెడ్డి, సుధారాణి, రాజ్యలక్ష్మి ఆశాలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ట్రాలీ ఆటో ఢీకొని నలుగురికి గాయాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఆర్టీసీ బస్సు ట్రాలీ ఆటో ఎదురెదురుగా ఢీకొని నలుగురికి గాయాలైన సంఘటన మండలంలోని మరిపాలెం సమీపంలోని మార్కాపురం ఒంగోలు ప్రధాన రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మార్కాపురం నుంచి ఒంగోలు వైపు వెళ్తుండగా మరిపాలెం సమీపంలోకి వచ్చేసరికి పొదిలి నుంచి మార్కాపురం వైపు వెళుతున్న ట్రాలీ ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ శివకు కాలు విరగగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న చెన్నమ్మ నాగిరెడ్డి ప్రిన్స్ అనే బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి క్షతగాత్రులను 108 వాహనం ద్వారా పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై బ్రహ్మనాయుడు ఏఎస్ఐ గోపాల్ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యల్ని వెలికితీయడంలో విశాలాంధ్ర ముందంజ

స్థానిక పోలీస్ స్టేషన్లో విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై కోటయ్య

తహసిల్దార్ కార్యాలయంలో విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ దృశ్యం

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో విశాలాంధ్ర దినపత్రిక ముందుంటుందని తహసిల్దార్ కే ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి ఎస్సై జి కోటయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి కోటయ్య తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కే ప్రవీణ్ కుమార్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ అత్యాల జఫన్య విశాలాంధ్ర 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కర్షకులువైపు పోరాడుతున్న విశాలాంధ్ర దినపత్రిక సేవలు అభినందనీయమన్నారు. ప్రజలకు ఉపయోగపడే కథనాలను వార్తలను విశాలాంధ్ర ప్రచురిస్తుందన్నారు. నూతన సంవత్సరంలో మరింత వరవడితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దార్ కే ప్రవీణ్ కుమార్ ఎస్సై జి కోటయ్య ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి ఎంపీపీ అత్యాల జెఫన్యా మండల అధికారులు విశాలాంధ్ర రిపోర్టర్ కామినేని వెంకటేశ్వర్లు చెరుకూరు నరేష్ తదితరులు ఉన్నారు.

పశువులు బీడు ఆక్రమణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని చోడవరం గ్రామంలో సర్వేనెంబర్ 165లోని పశువుల బీడు 20.85 సెంట్లు భూమిని స్థానిక సర్పంచ్ అయిన తండ్రి ఆక్రమించుకొని రెండు లక్షలు రూపాయలకు కౌలుకు ఇవ్వటం ఏమిటని మండల ఎంఆర్పీఎస్ నాయకులు మండల అధ్యక్షుడు గూడూరు శేఖర్ మాదిగ ఆధ్వర్యంలో భూమిపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ క్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపాటి రాజు కనిగిరి నాయకులు జేపీ రాజు మాదిగ పాల్గొని గ్రామంలో విచారించి తదనంతరం ఆక్రమించి సాగు చేస్తున్న పశువుల బీడుని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి చోడవరం గ్రామానికి చెందిన బడుగు బలహీన వర్గాల కు చెందిన నిరుపేదలు చెందిన 10 కుటుంబాల పశువుల బీడు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు వైయస్సార్ పార్టీ అధికారంలోకి రాగానే అధికారం చేతిలో ఉంది కదా అని ఆ నాయకుడు భూమిలోకి ఎవ్వరిని దిగనీయకుండా భయా

ందోళన గురిచేసి వేరే గ్రామానికి చెందిన వారికి దాదాపు రెండు లక్షలు కౌలు ఇవ్వటం ఎంతవరకు సభవని అని అన్నారు. అవసరమైతే జిల్లా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులను కూడగట్టుకుని ఉద్యమం చేపడతామన్నారు.

పరిశీలిస్తాము ఎమ్మార్వో ఎన్ వాసు :-

రికార్డులను పరిశీలించి తగు చర్యలను తీసుకుంటామని అవసరమైతే ఉన్నత స్థాయి అధికారులను సంప్రదించి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గూడూరు చార్లెస్ మాదిగ వెంకటయ్య మాదిగ పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చెయ్యాలి

- రెగ్యులరైజ్ అయ్యేంతవరకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వర్తింపచెయ్యాలి
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
- హెల్త్ అలవెన్స్ ఇవ్వాలి
- యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజుల నుండి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మువ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపిజే) నేడు వారికి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ అధికారం రాక ముందు నేటి సీయం జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల వారికి హామీలు ఇవ్వడం జరిగిందని కాని అధికారంలోకి వచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇచ్చిన హామీలను పట్టించుకోక పోవడంతో అన్ని రంగాల వారు రోడ్లపైకి వచ్చి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తున్నారని, ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఎద్దేవా చేశారు. కార్మికులను రెగ్యులరైజ్ చేసేంతవరకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని ఆయన కోరారు. కార్మికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హెల్త్ అలవెన్సులను ఇచ్చి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేదంటే ప్రజలు నీరు, వీధి లైట్లు లేక ఇబ్బందులు గురి కావల్సి వస్తుందన్నారు. యంపిజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, జిల్లా సహాయ కార్యదర్శులు పి మహబూబ్ ఖాన్, షేక్ గౌస్ బాషా, పట్టణ అధ్యక్షుడు షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

భైరవకోన హుండీ ఆదాయం రూ.8,53,538

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోన దేవస్థానంలో కార్తీక మాసంలో హుండీ ఆదాయం రూ.8,53,538 వచ్చినట్లు దేవస్థానం ఈఓ నర్రా నారాయణరెడ్డి తెలిపారు. వీటిలో హుండీ ద్వారా రూ.4,27,673, టిక్కెట్ల ద్వారా రూ.4, 25,865 మొత్తం రూ.8,53,538 వచ్చినట్లు ఈఓ నారాయణరెడ్డి తెలిపారు. ఒంగోలు దేవాదాయశాఖ ఇన్స్ పెక్టర్ సత్యనారాయ ణ పర్యవేక్షణలో హుండీ లెక్కించినట్లు తెలిపారు. భైరవకోన దేవస్థానంలో



గతంలో ఎన్నడూ లేని విధంగా కార్తీకమాసం హుండీ ఆదాయం భారీగా వచ్చిందని ఈఓ తెలిపారు. నల్లమడుగుల ఎంపీటీసీ ముడిమాల నారాయణరెడ్డి, బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభించిన చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా శుక్రవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ బాలికల కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఆడుదాం అంధ్ర క్రీడల్లో కబడ్డీ ఆడుతున్న బాలికలను పరిచయం చేసుకొని వారిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్క క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఉత్తమ అవార్డులను తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్య రావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా పూర్తి చేయాలి

ఎస్సీ సత్యనారాయణ

విశాలాంధ్ర-దర్శి : వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీడిసి ఏఎల్ ఎస్సీ సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేస్తున్న వారికి వెంటనే విద్యుత్ సరఫరా అందజేయాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని వినియోగదారులు సిబ్బందికి సహకరించి విద్యుత్ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ ఈ అబ్దుల్ కరీం, ఏడీఈలు పిచ్చయ్య, కృష్ణారెడ్డి, ఏఈలు వేణుగోపాల్వలు వురు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికి చెత్త బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర-దొనకొండ: ఇంటింటికి చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ గురువారం చేపట్టారు. సుమారు 500 చెత్త బుట్టలను వలంటీర్ల ద్వారా అందించామని, మిగిలినవి రెండు రోజుల్లో అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ చెత్త బుట్టలను చక్కగా సద్వినియోగం చేసుకుని పారిశుధ్య కార్మికుల తోపుడు బండితో వచ్చినప్పుడు చెత్తను వేసి పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా గ్రామస్తులు సహకరిం చాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి, వార్డు సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నిజాయితీ కె పట్టం - రాపూరి కొటేశ్వరమ్మ యానాది జాలర్ల సంఘం నూతన అధ్యక్షురాలు

విశాలాంధ్ర-పొన్నలూరు : వైసీపీ చేసిన అరాచకం, కుట్రలు, కుతంత్రాల నడుమ జరిగిన ఎన్నికల్లో అంతిమ విజయం నిజాయితీ కె పట్టం కట్టారని యానాది జాలర్ల సంఘం నూతన అధ్యక్షురాలు రాపూరి కోటేశ్వరమ్మ అన్నారు. మండల పరిధిలో శుక్రవారం జరిగిన యానాది జాలర్ల సంఘం ఎన్నికల్లో తను ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో కోటేశ్వరమ్మ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను గతంలో సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసామన్నారు. తనతో పాటు తమ సంఘ సభ్యులను ఇబ్బందులు పెట్టిన సమయంలో అండగా నిలిచిన కొండపి నియోజకవర్గ శాసన సభ్యులు డా. డోలశ్రీబాల వీరంజనేయ స్వామి టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పొన్నలూరు మండల టీడీపీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూసిన పొన్నలూరు ఎస్ఐ సాంబ శివరావు మాత్యశాఖ జెడి చంద్రశేఖర్ రవికుమార్ ఇమామ్ వలితో పాటు సిబ్బందికి కోటేశ్వరమ్మ ధన్యవాదాలు తెలిపారు.

ఆడదాం ఆంధ్ర క్రికెట్ విజేత శీలంవారిపల్లి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయితీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 26వ తేదీన ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. అందులో భాగంగా కోవిలంపాడు పంచాయితీలో శుక్రవారం ముగింపు సందర్భంగా స్థానిక సర్పంచి షేక్ బుజ్జి ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయితీలోని మిట్ట పాలెం, శీలంవారిపల్లి క్రికెట్ జట్లు పాల్గొనగా శీలంవారిపల్లి జట్టు గెలుపొంది మొదటి బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గెలుపొందిన శీలంవారిపల్లి క్రికెట్ టీంకు సర్పంచి షేక్ బుజ్జి అభినందించారు. వైసీపీ నాయకులు షేక్ ఖాజా, కె అంకయ్య, సచివాలయ కన్వీనర్ బలబద్ర జాన్‌బాబు, సచివాలయ సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

మనోహర్ నాగబాబులను కలిసిన వెంకట్

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ శుక్రవారం జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ జనరల్ సెక్రెటరీ కొణిదెల నాగబాబును కలిసి వారి చేతుల మీదగా జనవరి 6,7,8,9, తేదీలలో దర్శిలో ఘనంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమానికి ఆహ్వానించారు. అనంతరం దర్శి నియోజకవర్గ తదుపరి కార్యాచరణ గురించి చర్చించి, వారి సలహాలు సూచనలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

పెద్ద చదువులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది

- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : పేద కుటుంబాలలోని పిల్లలు కూడా పెద్ద చదువులు చదివేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. 'జగనన్న విద్యా దీవెన' పథకంలో భాగంగా అర్హులైన విద్యార్థులు, తల్లుల జాయింట్ ఖాతాలలో నాలుగో విడత విధులు జమ చేస్తున్న సందర్భంగా శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్న రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి అనుబంధంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకా యమ్మ పాల్గొన్నారు. ఆనంతరం లబ్ధిదారులకు వారు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విడతలో జిల్లాలోని 41,868 మంది విద్యార్థులు, 38,280 మంది తల్లులకు రూ.30,92, 72,774 ల ప్రయోజనం కలుగుతున్నట్లు చెప్పారు. లబ్ధిదారులైన విద్యార్థులలో 13,624 ఎస్సీలు, 1,028 ఎస్టీలు, 12,584 మంది బీసీలు, 9890 ఈబీసీలు, 2431 మంది ముస్లిం మైనార్టీలు, 2266 మంది కాపులు, 45 మంది క్రిష్టియన్ మైనార్టీలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ నాలుగు విడతలలో కలిపి రూ.138,50,59,495 లను ఈ పథకం క్రింద ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాకుడదన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాదీవెన పథకం క్రింద ఈ ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న ఈ సహాయాన్ని సద్విని యోగం చేసుకుని ఉన్నత విద్యావంతులుగా, సమాజంలో ఉత్తమ పౌరు లుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. జడ్పీ చైర్పర్సన్ బూచే పల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలను అభివృద్ధి చేయడంతోపాటు జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, జిల్లా బి.సి.సంక్షేమ అధికారి అంజల, దివ్యాంగుల సంక్షేమ అధికారి అర్చన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములకు అవసరమైన మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఉన్న స్ట్రాంగ్ రూములను సందర్శించి వాటికి అవసరమైన మరమ్మతులు చేపట్టి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీ.ఈ.ఓ.) ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఇందులో పాల్గొన్నారు. క్లెయిమ్స్ పరిష్కారం, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, వి.వి. ప్యాట్ల డెమో ప్రదర్శన, తదితర అంశాలపై సి.ఈ.ఓ. ఆరా తీశారు. అనంతరం ఈ అంశాలపై ఈ.ఆర్.ఓ.లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. స్ట్రాంగ్ రూములపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. పీ.ఓ., ఏ.పీ.ఓ.. ఓ.పీ.ఓ.ల వివరాలను సత్వరమే సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లలో అవగాహన పెంచేలా గుర్తించిన ప్రాంతాలలో వి.వి.ప్యాట్ల డెమో కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైన పోలింగ్ కేంద్రాలలో వికలాంగులు, ఓటర్లకు అవసరమైన ర్యాంపుల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోపాలు లేకుండా దృష్టి సారించాలని చెప్పారు. పెండింగ్ క్లెయిమ్స్‌ను కూడా త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు విశ్వేశ్వరరావు, జాన్ ఇర్విన్, ఈ.ఆర్.ఓ.లు లోకేశ్వరరావు, నారదముని, వరకుమార్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు బహిరంగ సభకు స్థల పరిశీలన చేసిన మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనవరి 5వ తేదీన కనిగిరిలో జరిగే బహిరంగ సభకు వస్తుండటంతో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. కనిగిరి పట్టణానికి దగ్గర్లో ఉన్న పామూరు, వెలిగండ్ల వెళ్లే మార్గాల్లో స్థల పరిశీలన చేశారు. 20 24 సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం చేసే దిశగా ఎన్నికల శంఖారావాన్ని కనిగిరి నుంచి పూరించనున్నారు. లోక్సభ స్థానం పరిధిలోని బహిరంగ సభకు బహిరంగ సభలో లక్ష మంది పాల్గొనేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉగ్ర అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభ ద్వారా కనిగిరి ప్రజలకు చంద్రబాబు నాయుడు వాగ్దానం చేస్తారన్నారు. లక్ష మంది పాల్గొనే బహిరంగ సభకు పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులతో ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.కావున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని సురేంద్ర రెడ్డి, అచ్చాల రవి, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ,మనోజ్ రెడ్డి, తమ్మినేని భాస్కర్ రెడ్డి, బ్రహ్మన్న ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు సమాయత్తం కండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు కనిగిరి నియోజకవర్గానికి వస్తున్నందున తెలుగుదేశం కార్యకర్తలు సమాయత్తం కావాలని టీడీపీ నాయ కులు ఇంద్ర ఇంద్రభూపాల్ రెడ్డి, మినీగా కాశయ్య, ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం బొంతగుంట్ల గ్రామంలో చంద్ర బాబు సభకు కార్యకర్తలకు సమయత్వం కావాలని సమావేశం నిర్వహించారు. టీడీపీ 2024 లో అధికారంలోనికి వస్తుందని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ పార్టీ అందుబాటులో ఉంటుం దని అడ్డగోలు రాజకీయాలు చేయడం తెలుగుదేశం నాయకత్వానికి తెలియదని నీతి నిబద్ధతగా పనిచేయటమే తెలుగుదేశం కార్యకర్తల నైజం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రధాన కార్యదర్శి కుర్ర వీరారెడ్డి

ఎన్నిక అయిన నూతన కమిటీ సభ్యులు ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి, వీరారెడ్డి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంకం మండలంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా 13వ మహాలు నిర్వహించారు. ఈ మహాసభలలో ప్రకాశం జిల్లా రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా వడ్డేహనుమారెడ్డి, ఉపాదులుక్షులుగా పిల్లి కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా వీరారెడ్డి, సహాయ కార్యదర్శిగా బాణాల రామయ్య, కోశాధికారిగా వెంకటేశ్వర్లు, వీరితో పాటుగా మరో 15 నాయకులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైయిన నూతన కమిటీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమరెడ్డి మాట్లాడుతూ 2023 భూహక్కుల చట్టం 2022లో తీసుకురావడం జరిగింది. ఈ పథకం వలన రికార్డులో రైతు తమ భూమి నమోదు చేసుకొని 2నెలలు దానిని సాగు చేయకపోయినా ఫిర్యాదు చేయక పోయినా భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ విధానాన్ని గొడవలు సృష్టించే రెవిన్యూ వ్యవస్థకు పూర్తి హక్కులు కల్పించడం అన్యాయమన్నారు. ఈ వ్యవస్థను నిలువరించేందుకు న్యాయ వ్యవస్థలో కొందరు పోరాటాలు చేస్తూ వున్నారు.ఈ న్యాయమైన హక్కును కలరాయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ హక్కుపై ఎవరైనా న్యాయపరమైన అంశంపై కోర్టుకు వెళ్లే హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జామాయిలు పంట విషయంలో పారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ వారు పాటలు నిర్వహించడం జరిగింద న్నారు. జామాయిలు పంట ధర 5500 మార్కెట్లో వుంటే కేవలం 3300 రూపాయలు అమ్మించడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మకయ్యి తక్కువ ధరకే రైతుల వద్దనుండి అమ్మిస్తున్నరని అన్నారు. కర్ర ఏర్పడితే ప్రవేటు కంపెనీలకు వెళ్తుందో అప్పుడు కర్రకు డిమాండ్ తగ్గి పోతుందని దీని కారణంగా ప్రభుత్వానికి రైతులు నష్టం జరుగుతుందన్నారు.దీనిపై ప్రభుత్వం విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నీరు లేకపోతే మానవాళి మనుగడ లేదని అన్నారు. ఈ నీటిని నిల్వ చేసే ప్రాజెక్టులో ఎక్కడ సరిగా లేవన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభించి 18యేళ్లు అవుతున్న ఇప్పటికీ పూర్తీ కాలేదన్నారు. ఇన్నేళ్ళు అవుతున్న పూర్తి కలేదంటే అప్పటినుండి ఇప్పటి వరకు వున్న ప్రభుత్వాలకు ఈ ప్రాజెక్ట్ పై వున్న చిత్తశుద్ధి కనిపిస్తుంది. అలాగే ఈ జిల్లా వున్న మరో ప్రాజెక్ట్ అయిన గుల్లకమ్మ గేటు కొట్టుకోపోతే ఇంత వరకు పట్టించుకోలేదని అన్నారు. ఆ కొట్టుకు పోయినా గేటును పరిశీలించిన జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు నెలలో పూర్తి చేస్తామని 17 నెలలు అవుతున్న ఇంతవరకు బిగించడం చేతకలేదని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు 600 కోట్ల ప్రజాధనం కర్చు అయిందన్నారు. ఇంతవరకు చివరి భూముల వరకు ఒక్క చుక్క నీరు అందలేదు అన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగు తాగుకు అనేక మంది ప్రజలు ఎదురు చూస్తున్నారనీ అన్నారు.ప్రాజెక్ట్ మొదలు పెటడమే తప్ప పూర్తి చేసేది లేదని దీనితో ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు అన్నారు.దీని విషయమై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 760 మండలాలు కరువు మండలాలు వుంటే కేవలం103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిం చడం ఏమిటని ప్రశ్నించారు.నిజంగా 473 మండలాల్లో కరువు వుందనీ అధికారులు ఇస్తున్న నివేదికలో తెలుస్తుందన్నరు.గత 50 ఏళ్లలో లేని కరువు ఈ ఖరీఫ్ రబీ సీజన్లో వర్షపాతం లేక వచ్చిందని అన్నారు. మన ముఖ్యమంత్రి తన రాష్ట్రాన్ని సుభిక్షంగా వుందనీ చెప్పకపోతే తనను ఎక్కడ తప్పు పడతారని కరువు మండలాలను ప్రకటించ లేదన్నరు. తన పార్టీ పేరులోనే యువజన శ్రామిక రైతు పార్టీ అని పెట్టుకొని ఆ రైతుకు ఏమి మేలు చేశావని ప్రశ్నించారు.రైతుకూ అవసరమైన నీరు, మంచి విత్తనాలు, ఎరు వులు, గిట్టుబాటు ధర కల్పిస్తే వారికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు.రాబోయే ఎన్నికల కాలంలో కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. మీరు అలా చేయకపోతే మేము రైతుల పక్షాన నిలిచి రైతులకు న్యాయం జరిగేవరకు పోరాడతామని అన్నారు. ఈ మహాసభలలో ఎన్నిక అయిన రైతు సంఘం ఆదిశగా వెళ్తామని అయన అన్నారు.రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ డి శ్రీనివాస్ ఈ మధ్య కాలంలో రైతులు అనేక గడ్డు పరిస్థితిలో వ్యవసాయం చేస్తున్నారు అన్నారు. ఇప్పుడు వున్న కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పంటను కొనలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారన్నారు. రైతుబరోసా, కొనుగోలు కేంద్రా ల్లో ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితుల్లో లేవన్నారు. దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతులకు పంటను 2500 రూపా యలకు కొనుగోలు చేయాలన్నారు.రైతు సంఘం ప్రకాశం జిల్లా సహాయ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా 13 వ రైతు సంఘం మహా సభలు జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మహా సభలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉంటామ న్నారు. దేశానికి వెన్నెముకైన రైతు, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడతామన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రంలో స్థానిక ఎంఇవో కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీల్లో భాగంగా బాల్ బాడ్మింటన్ పోటీలను నిర్వహించగా యువకులు ఉల్లాసంగా పాల్గొన్నారు. పోటీలను ఎంపీపీ కందుల. వెంకటయ్య, ఎంపీడీవో మరియదాసు, తహాసీల్దార్ దాసు తదితరులు ప్రారంభించి, కొద్దిసేపు ఆటాడారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు పోటీల్లో పాల్గొన్నారు. సచివాలయం 1,2 పరిధిలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎదురుగా వస్తున్న గేదెలను తప్పించబోయి లారీ బోల్తా

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం నలగుంట్ల గ్రామ సమీపంలోని అమరావతి-కడప రాష్ట్రీయ రహదారిపై హెవీ లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ బోల్తా పడింది. ఎదురుగా గేదలు రోడ్డుకు అడ్డంగా వస్తున్న సందర్భంలో లారీ డ్రైవర్ గేదెలను తప్పించే క్రమంలో లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదం నుంచి లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. జగ్గయ్యపేట నుండి కడపకు పేపర్ కేషన్ ఇనుప స్తంభాలను తరలిస్తుండగా సంఘటన చోటుచేసుకుందని లారీ డ్రైవర్ వెల్లడించాడు.

ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ (శేఖర్), బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు శుక్రవారం జిల్లా సబ్ కలె క్టర్ రాహుల్ మీరాకు వినతిపత్రం అందజేశారు. సానుకూ లంగా స్పందిస్తూ గిద్దలూరు పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలియజేసినట్లు తెలి పారు. బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యులు ముప్పూరీ శ్రీనివా సులు, పట్టణ కార్యదర్శి ఎం.రమణ, బి ప్రసాద్, మార్కాపురం కన్వీ నర్ పివి కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కె రమణరావు, మార్కాపురం పట్టణ బీజేపీ అధ్యక్షులు పి.రామచంద్ర పాల్గొన్నారు.

జనసేన జిల్లా అధ్యక్షులను కలిసి జానపాటి రాజశేఖర్



విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్‌ని కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో సియస్ పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు జానపాటి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కనిగిరి నియోజకవర్గ సమస్యల గురించి చర్చించడం జరిగింది. పీసీ పల్లె మండలం పెద్ద ఇర్లపాడు గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాదాసు రమేష్ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలని చూడడానికి ఆహ్వానించడం జరిగింది. త్వరలో వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి యలమందల రహిముల్లా, జనసేన పార్టీ హనుమంతునిపాడు మండల అధ్యక్షుడు ఆకుపాటి వెంకట్రావు, కార్యక్రమాల కమిటీ సభ్యులు రామిశెట్టి సునీల్, జనసేన పార్టీ వెలిగండ్ల మండల అధ్యక్షులు తాతపూడి ప్రవీణ్, సియస్ పురం మండల జనసేన నాయకులు ఉల్లిపాయల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాముల విగ్రహాలను బహుకరణ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని లక్ష్మక్క పల్లి ఎంపీపీ పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన త్యాగశీలి పొట్టి శ్రీరాములు విగ్రహాల ఆవిష్కరణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి జగన్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామ సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. పాఠశాలకు వాసవి క్లబ్ గవర్నర్ వెలుగూరి వెంకట చంద్రశేఖర్ మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను బహుకరించడం జరిగింది, ఈ విగ్రహాలను దాత అయిన వెలుగురు చంద్ర శేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యఅతిథి ఎంపీపీ ఎస్ భూలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో స్వాతంత్ర్య జాతీ యోద్యమకారుల విగ్రహాలను ఏర్పాటు చేయడం మంచి సంప్రదాయమన్నారు. పెద్ద మొత్తంలో విగ్రహాలకు ఆర్థికంగా ఖర్చు చేసి పాఠశా లకు విగ్రహాలను బహుకరిం చిన వెలుగూరి వెంకట చంద్రశేఖర్‌ను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి జగన్ బాబు అరుగును, రేకుల షెడ్డును, పెయింటింగ్ లాంటిఖర్చులకు స్వతహాగా ఆర్థిక సహాయం చేయడం జరిగి ంది. దీంతో వారిరువురిని మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావు అభినందించారు. జిల్లా వైఎస్ఆర్సిపి కౌన్సిల్ సభ్యులు ఎస్ రామ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ఎక్కండి తిరుపతిరెడ్డి, వాసవి క్లబ్ క్యాబినెట్ కార్యదర్శి కే నాగేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు ఎస్కేఅబ్దుల్ షుకూర్, ఎస్ఎంసి స్కూల్ చైర్మన్ పెరిక సుందర్ కుమార్, వైస్ చైర్మన్ పొందుగుల శుభకల, ఎం కొండారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మరియదాసు, విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముత్తుములకు ఆహ్వాన పత్రిక అందజేత

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డిని తురిమెళ్ళ పంచాయతీ, మదారుపల్లె గ్రామానికి చెందిన గ్రామ స్థులు, మరియు టీడీపీ కార్యకర్తలు కలిశారు. జనవరి 5వ తేదీన గ్రామంలో జరగ నున్న శ్రీ ఈశ్వరిదేవి ఆరాధన సందర్భంగా ఆ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందచేశారు. తురిమెళ్ళ మాజీ సర్పంచ్ నారి శెట్టి వీరమ్మ, కరుణాకర్, గోపాల్ రెడ్డి, జనార్దన్, ఆకవీటి మస్తాన్ వలి, ఉదయగిరి ప్రసాద్, కె. సిద్దయ్య, ఎర్రయ్య, యేలం నరేష్, శ్రీనివాసులు, పి.కృష్ణ, రంగారెడ్డి, నాగయ్య, వి.జాన్, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, పఠాన్ సనాఉల్లాఖాన్ పాల్గొన్నారు.

కొనకనమిట్లలో వైసీపీ నుంచి 10 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల లోని ఎస్సీ కాలనీలో మార్కాపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో కాలనీకి చెందిన పది కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు కాలనీకి చెందిన వంగిపురం గురవయ వంగిపురం ప్రసాద్ పత్రా కరుణయ్య పత్రా చంటి సురేష్ పత్రా నవీన్ రోహన్ సుధాకర్లకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలనీలో తాగునీటి సమస్య విద్యుత్ సమస్య అంతర్గత రోడ్లు కు సైడ్ కాలువ లేక ఎక్కడ మరి అక్కడే ఉంటుందని నారాయణరెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మన ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు ఎం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ రామలింగయ్య యూనిట్ ఇంచార్జ్ జవ్వాజి భాషా పతి నాయుడు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ ముక్కాల శ్రీనివాసులు రెడ్డి ముక్కాల నరసింహారెడ్డి ముప్పా కాటమరాజు నిశానం డేవిడ్ పి కాంతారావు టిడిపి నాయకులు కార్యకర్తలు ఎస్సీ కాలనీ యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, కార్యదర్శి మాన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 35 కుటుంబాలు శుక్రవారం వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. సంగిశెట్టి వెంకటేశ్వర్లు (మాజీ సిగిల్ విండో డైరెక్టర్), పోకల మాల్యాద్రి, సంగిశెట్టి తిరుపతయ్య, ఈపూరి లక్ష్మయ్య, సంగిశెట్టి బాలయ్య, రెబ్బా బాలయ్య,సంగిశెట్టి సుబ్బయ్య, సంగిశెట్టి అజయ్, సంగిశెట్టి రమణయ్య,షేక్ షరీఫ్, దండే శ్రీను, నారాయణమ్మ,మన్నేపల్లి వెంకటయ్య, ఉల్లిపాయల నవీన్, తోట వెంకటయ్య, సంగిశెట్టి సుబ్బారావు,తోట వెంకటేశ్వర్లు, సంగిశెట్టి మనోహర్, పోకల మనోహర్, తోట వెంకటేశ్వర్లు, బొట్ల వెంకటేశ్వర్లు, పూసా మోగలయ్య, సంగిశెట్టి హజరతు, తోట మొగలయ్య,సంగిశెట్టి రమణయ్య, కోమ్మినేని చెన్నరాయుడు, సంగిశెట్టి మహేష్, షేక్ ముస్తఫా (వాలంటీర్) నల్లమాడుగుల, షేక్ అషు (నల్లమడుగుల) మరి కొందరు తెలుగుదేశం పార్టీలో చేరారు.